
జంపన పెద్దిరాజు స్మారక కథల పోటీలో రు.1000లు మొదటి బహుమతి పొందిన కథ



సీలింగ్ చట్టానికి పంగనామాలు పెట్టి, ఆరోగ్య సూత్రాలకు తిలోదకాలిచ్చి మూసీ తీరం పొడుగునా చిందర వందరగా పుట్టుకొచ్చిన కాలనీల్లో అక్రమ నగర్ మొదటి బహుమతి కొట్టేస్తుంది. ఆ పేరు పెట్టినది కాదు కానీ బాగా ప్రచారంలోకి వచ్చేసింది. మొట్ట మొదట ఇళ్ళుకట్టుకున్న కొందరు బిజలీనగర్ అన్నారు.

తర్వాత వచ్చిన వాళ్ళకు చాలా మందికి అది నచ్చక విక్రమ నగరం అన్నారు. కాస్త పలుకుబడి వున్న ఒక రిద్దరు సిటీ బస్సు తిరిగే ఏర్పాటు కూడా చేశారు. అయితే ఆ బస్సు నుదుటి మీద యే పేరు ఉండాలని వివాదం వచ్చింది. ప్రతిష్ఠకు సంబంధించిన సమస్యగా ఎదిగిపోయింది.

బస్సు కాలనీలోనికి రాకపోయినా పరవాలేదు కానీ ప్రత్యర్థులు పెట్టిన కాలనీ పేరుతో నడవరాదను కున్నారు. రెండు వర్గాలలో వున్న కొందరు పెద్దలు. బస్సు ఈ బాధ పడలేక నిలచిపోయింది. రెండు వర్గాలూ తృప్తి పడ్డాయి. రెండు పేర్లమీదా రెండు సంక్షేమ సంఘాలు వెలిసి కాలనీ అభివృద్ధికి కృషి కొనసాగిం చాయి. అడ్రసులు వెతుక్కుంటూ కొత్తగా వచ్చిన వాళ్ళకి రెండు నామాలూ చాలా ఇబ్బంది కలిగించేవి. ఒక పోస్టుమన్ విసుగుదలతో ఏ శుభముహూర్తంలో ఆ కాలనీకి అక్రమ నగర్ అని వేరొక పేరు పెట్టాడో కానీ ఆ రోజునుంచీ ఆ పేరే వ్యవహారంలో నిలిచిపోయింది.

ఏ రిక్షాలోనో, ఆటోలోనో కూర్చుని ఆ పేరు చెప్తేచాలు ఏ పొరపాటూ లేకుండా తిన్నగా తీసుకు పోతాడు. నిండా నూరు కొంపలు లేవు, "రెండు సంఘాలెందుకండీ. అందరూ ఒక్కటై కనీస సదు పాయాలు వచ్చే ఏర్పాటు చేసుకోవాలి కానీ" అన్నారు కొందరు మెల్లగా. "రెండు సంఘాలుంటే నష్టమేమిటి పోనిద్దురూ - ఇతర్త్రా ప్రకాశించలేని వాళ్ళకు కాస్త అవకాశం లభించ నివ్వండి ఈ విధంగా" అన్నారు కొందరు పెద్దలు. ఇంత ఉత్సాంతో ఇరువర్గాలూ పోటీ ఇతర్త్రా సదుపాయాలు గురించి ఆలోచించాలను కున్నారు. ఉదయం, సాయంత్రం, పండగ రోజులైతే ఇరవై నాలుగు గంటలూ రికార్డు సంగీతం మైకుల్లోంచి విడిచిపెట్టి ఇతోధికంగా ఆధ్యాత్మిక సేవ చేస్తున్నారు. చదువు మీదా, భవిష్యత్తు మీదా ఆశవున్న కొద్ది మంది అభిమన్యులు శబ్దకాలుష్యంలో కూడా ఏకాగ్రతసాధిస్తూ యోగ సాధన చేస్తూ వుంటారు పాపం.

** ** **

ఆరోజు ఉదయం, స్కూలుకు సెలవు పెట్టి ఒక వాటాలో వచ్చి చేరింది శాంత అదే కాలనీలో. కొడుకు గోపిని హైస్కూలుకు పంపి, ముందు గది శుభ్రం చేసి, చిన్న వంటగదిలో సామాన్లు సర్దుకొని పెరటి తలుపు తీసింది. చిట్టడవిలా పెరిగిన పెరడు చూస్తే ఆశ్చర్యం వేసింది. తన స్నేహితురాలు విమల ఈ వాటాలో అద్దెకున్నప్పుడు ఒక మారు ఇదివరలో శాంత ఇక్కడకు వచ్చింది. పెరడు మరీ విశాలం కాకపోయినా కలుపు తీసి, ఒక కరివేపాకు మొక్క, రెండు అరటి చెట్లూ నాటి, గోడవార వాడంబరం మొక్కలు వేసి మూడ ముచ్చటగా వుంచింది విమల.

"స్వంత ఇంట్లో ఇంకెంత చక్కని తోట వేస్తావో" అని శాంత పరిహాసం ఆడింది కూడా. అలాంటి పెరడులో పిచ్చిమొక్కలూ, ముళ్ళపొదలూ, పల్లేరు తీవలూ విజృంభించి విమల వేసుకున్న మొక్కల్ని నులిమి నేలకు వంచేశాయి. మిక్సెడ్ ఇకానమీలో నల్లధనం చేసే స్వైర విహారంలా తోచింది ఆ ముళ్ళ తీగల అల్లరి. శాంతపని చేస్తున్న ప్రైవేట్ స్కూల్లోనే బి.ఎ. పాసయి ట్రైనింగ్ అయిన టీచర్‌గా పని చేస్తున్నది విమల. ఏడాది నుంచీ మంచి స్నేహం ఇద్దరికీ. ట్రైన్డ్ టీచర్సుకి మంచి స్కేల్స్ నిర్ణయించారని విన్న శాంత 'విమల కేం, అదృష్టవంతురాలు అనుకుంది. కానీ రసీదులో అందు కున్నట్టు చూపిన జీతం విమల చేతికి మేనేజ్‌మెంట్ ఇవ్వడం లేదన్న చేదునిజం తెలుసుకున్న రోజున చాలా బాధపడింది. చట్టాలూ, జీ.ఓ.లు చదువుకున్న విమలనే ఆదుకో లేకపోతుంటే సామాన్యులకు జరిగే దోపిడీని ఎలా నివారిస్తాయని నిట్టూర్చింది శాంత.

బి.ఎ. పూర్తి చెయ్యని శాంతకు మూడు వందలు, మేనేజ్‌మెంటు ఇస్తూవుంటే అదే మహాప్రసాదంగా అందుకుని, రెండు మూడు ట్యూషన్లు చెప్పుకుని గోపిని చదివించుకుంటోంది ఇంత వరకూ.


ఉత్సాహంగా ఇంట్లో అడుగుపెట్టిన గోపి తన పుస్తకాల సంచీ స్టూల్ మీద పెట్టి "అమ్మా నాకు మొన్న టెస్టులో నూటికి తొంభై ఆరు మార్కులు లెక్కల్లో వచ్చాయి తెలుసా. ఇలాగే నా స్టాండర్డ్ నిలబెటు ట్కుంటే బి.ఇ.లో సీటు తప్పకుండా వస్తుందన్నారు మా మాష్టారు" అన్నాడు కళ్ళు పెద్దవి చేసుకుంటూ. చీకటి పడ్డాకానీ ఆ కాలనీలోని దోమల బెడద తల్లికీ కొడుక్కీ తెలిసి రాలేదు. భోజనం అయినాక హోం వర్కు చేసుకుందామనుకున్న గోపి మేఘాల్లాగ ముసురు తున్న

# విషవలయాలు

## నేడుగు రాజేశ్వర రావు

పడుతుంటే తన బాధ్యత తగ్గినట్టే అని గ్రామ పంచాయతీ కాస్త నిద్రలోకి జారుకుంది. ఆ కాలనీలో ఇళ్ళు చాలా భాగం అద్దెకు ఇవ్వడానికి కట్టినవే కానీ స్వంతదార్లు ఉండేందుకుకాదు. ఓనర్లు బంజారా హిల్స్‌లోనో శాంతి నగర్లోనో భవంతులు ఏర్పాటు చేసుకున్న వాళ్ళే. సిటీలో పెరుగుతున్న బాడుగ రేట్లకు తట్టుకోలేక తక్కువ అద్దె అని ఆశతో చేరిన అభాగ్యులు కొందరు వచ్చి చేరితే, వెల్డింగ్ వ్యాపారులూ, చిన్న సైజు కోళ్ళఫారం నడిపేవాళ్ళూ, మందుల తయారీ వాళ్ళు మధ్య మధ్య కొన్ని ఇళ్ళలో అద్దెకు చేరి ఆ కాలనీకి అందం నిండుతనం తెచ్చి పెట్టేరు. అందరికీ అన్ని వరాలూ కురిపించే సమర్థుడైన పరమాత్ముడికి ఎండా వానా ఏమిటని రెండు వర్గాల వారూ రెండు చిన్న కోవెలలు ముందుగా కట్టి తర్వాతే రోడ్లూ వీధి దీపాలూ







దోమలతో ఒక్క నిమిషం వేగలేక పోయాడు. ''ఇవాళ చదువుకోకు. పడుకో రేపు ఆదివారం కదా, ఉదయమే హోం వర్కు చేసుకుందువుగాని'' అంది శాంత ధైర్యం చెప్తూ. కానీ తన మనసులో దిగులు పడింది. ఇలా దాడి చేస్తున్న దోమలతో గోపి చదువు ఎలాసాగుతుంది ర్రాతెపూట అనుకుంది. చిరుగులున్న పాత దోమ తెర తీసి చిరుగుల్ని, దారంతో మూసి ఓపికగా కట్టి గోపిని పడుకోబెట్టి తానూ కన్నుమూసింది. కానీ స్థలం మార్పువల్ల నిద్రరాలేదు. ''అమ్మా మా స్కూలు గోడలు పగులగొట్టి రోడ్డు వెడల్పు చేశారు చూశావా. ట్రాఫిక్ రద్దీ ఎక్కువ వుందని అక్కడ. మళ్ళా పరిస్థితి మామూలు గానే వుంది. బళ్ళమీద పళ్ళూ కాయలూ అమ్ముకునే వాళ్ళూ, స్వెట్టర్లు అమ్ముకునే వాళ్ళూ ఆ జాగాని ఆక్రమించేశారు. నిన్న దగ్గర్లోనే క్రొత్త సినిమా హాలు ప్రారంభించేరు'' అన్నాడు గోపి. ఆ విషయంలో శాంతను ఆశ్చర్య పరచేది ఏమీ లేకపోయినా పసివాడి పరిశీలన కొంత వింతగా తోచింది. తన చుట్టూ వున్న విచిత్రమైన వ్యవస్థను మెల్లగా అర్థం చేసుకుందుకు ప్రయత్నిస్తున్నాడు. ట్రాఫిక్ సాఫీగా జరిగి ప్రజలు సుఖపడాలని శ్రమా, ఖర్చు పెట్టినా ప్రజలకు అనుకున్న సదుపాయం అందలేదని వాడి మనసులోబాధ. ఎందుకు అందలేదని, అర్థం చేసుకునే ప్రాయం కాదు. అలా మాటలాడుతూ నిద్రలోకి జారుకున్నాడు. కానీ శాంతకు నిద్ర రాలేదు. ఆమె పని చేస్తున్న ప్రైవేటు స్కూలు సిమ్మెంటు రేకులూ, గొడ్ల సావిడాలాంటి గదులూ, జ్ఞాపకం వచ్చేయి. ఆ స్కూలుకు గుర్తింపు సంపాదించి చదువును అమ్ముకుంటూ డబ్బు చేసుకుంటున్న మేనేజిమెంట్ మీద కోపం వచ్చింది. అలా ఆమె ఆలోచనలు తనచుట్టూ తిరుగుతున్న వ్యవస్థ మీదకు పోయాయి.

రేపు ఆదివారం. ఎంచక్కా ఆడుకోవాలి అన్న ఆరోగ్యమైన కోర్కెలతో పడుకోవలసిన గోపి రెండేళ్ళ తర్వాత వ్రాయుగల ఎంట్రెన్సు పరీక్ష పోటీలో ఎలా నిలవాలి అని ఆలోచిస్తున్నాడంటే ఎటువంటి పరుగు పందెంలాంటి వ్యవస్థను రూపొందించుకున్నాం అను

కంప్యూటర్ సిమెంట్
ప్రియా సిమెంట్
మా శ్రద్ధంతా మీ కోసమే
OPC NON LEVY
Priya cement



ఇదిగో...అల్లుడూ!
నువ్వు ఇల్లు
కట్టించి
ఇచ్చేవరకూ...
నీతో
కాపురానికి
రాదు....
అర్థమైందా?

ఈ ఇల్లు
ప్రియా
సిమెంట్‌తోనే
కట్టాలి!

MARUTI/PRIYA/TL3

పైన కార్టూన్‌లో నటీనటులు ఎవరు? ఏ చిత్రంలో అన్నది కార్డుపై వ్రాసి తెలపండి. ప్రియమైన బహుమతులు గెలుచుకోండి!
MARUTI, 6, Saravan St. Madras — 600 017

కుంది. ఇంతలో, ఉదయం ఇంపోర్టెడ్ సెంటు రాసుకు వచ్చిన ఇంటావిడ గుర్తుకు వచ్చింది. ఆమె బంజారా హిల్స్‌లో వుంటుందట. నాలుగువాటాలున్న ఇక్కడ భవంతి కాక బిర్లామందిర్ దగ్గర రెండు ఫ్లాట్లు వున్నాయట. "పైన ఉన్న వాటా ఆరువందలకు తక్కువకి ఇవ్వను. ఎవరికైనా కావాలని అడిగితే నా ఫోన్ నెంబర్ ఇవ్వండి' రసీదు మాత్రం ఇవ్వం అని స్పష్టంగా చెప్పండి" అంటూ వెళ్ళిపోయింది.

విమలకు స్కూల్ వాళ్ళు తక్కువ జీతం ఇచ్చి ఎక్కువగా రసీదు అడుగుతూ వుంటే ఈ ఇంటావిడ ఆరువందలు బాడుగ తీసుకుని అసలు రసీదే ఇవ్వనంటుంది. రెండింటిలోనూ చట్టానికి అందని దోపిడీ, ధనార్జన. నిద్రరాని శాంత ఆలోచనలు చివరకి తన గత జీవితం మీదకు మళ్ళాయి. "సర్వాంతర్యామీ! తండ్రీ" అంటూ రోజూ దేవుణ్ణి తలుచుకునే తల్లి దేవుడు ఎక్కడో వున్నాడని వెతుక్కుంటూ తీర్థయాత్రలకి వున్నకాస్తంత ధనం వెచ్చించింది. బి.ఏ. చదువుకుంటానని శాంత పట్టుబడితే ఆడపిల్లకు అంత చదువెందుకు దండగ అంది. మెడలు వంచి, నాన్నగారు పోయిన ఆరు నెలలకే పెళ్ళి జరగాలని తీర్మానించి, చదువు మాన్పించి పెళ్ళి జరిపించి తన బాధ్యత తీరిందని కళ్ళు మూసుకున్న తల్లిని కసితీరా తిట్టుకుంది. సిద్ధార్థుడు సత్యాన్వేషణకు సర్వసౌఖ్యాలూ విడిచి పోతే శాంత భర్త విలాసాలన్వేషణలో నిర్దాక్షిణ్యంగా శాంతనూ గోపినీ విడిచి వెళ్ళిపోయాడు. ఈ విశాల విశ్వంలో గోపీ తనూ మిగిలి పోయారనడం కంటే ఈ వ్యవస్థలో నలిగిపోయారనడం న్యాయం. కష్టాలన్నీ ఇద్దరే పంచుకున్నారు. తండ్రి చలవ వలన ఎంత మాత్రం చదువు కోగలిగిందో ఆ చదువే శాంతనూ గోపినీ రక్షించి ఈ మాత్రంగా నిలబెట్టింది.

చిన్న కంతల్లోంచి కొన్ని దోమలు తెరలో దూరబడి బైట దోమల పోటీ లేకపోవడంతో గుత్త ఆధిపత్యంతో గోపిని కుడుతున్నాయి. లైటు వేసి దోమల్ని తోలి, దోమ తెర సవరించి పడుకుంది శాంత. ఈ సందడికి గోపి కూడా లేచి "అమ్మా స్మాల్‌పాక్స్‌ని పూర్తిగా నిర్మూలించినట్టే ఈ దోమలను తలుచుకుంటే పూర్తిగా నాశనం చెయ్యలేమంటావా?" అన్నాడు. కొడుకు మాటలకు అంత అర్ధరాత్రి పగలబడి నవ్వింది శాంత. "నువ్వు అలాంటి ఉపాయం కనుక్కున్నా అందరూ దానిని ఉపయోగించుకోవద్దూ, ఎలాగో బతికేద్దాం అని అనుకోకుండా ఆరోగ్యంగా హాయిగా వుండాలని అందరూ కోరుకోవద్దూ" అని గోపి తల నిమురుతూ నిద్రపుచ్చింది. వీధి చివర మేడమీద ఎవరో ప్రారంభించిన భజన మెల్లమెల్లగా తారాస్థాయికి చేరుకుంది. మైకులు పెట్టి పాతిక, ముప్పై మంది గొంతులు కలిపి భజన చేస్తున్నారు. మతపరమైన స్వేచ్ఛ పవిత్రమైనదని గుర్తించిన మన సమాజం రాత్రివేళ కన్నుమూసి నిద్ర పోయే వ్యక్తిగతమైన కనీస హక్కును గౌరవించలేక పోతోందనుకుంది. తెల్లవారుజామున కాస్త మగత నిద్ర పట్టింది.


## పోస్టల్ చందాదారులకు విజ్ఞప్తి

1-1-1987 నుంచి పోస్టల్ రేట్లు పెరిగిన కారణంగా ఆంధ్రజ్యోతి వార పత్రిక చందారేట్లు ఈ క్రింది విధంగా సవరించామని తెలియచేస్తున్నాము. సవరించిన కొత్త రేట్లు 1-1-87 నుంచి అమలులోకి వస్తాయి.

| | | |
|---|---|---|
| 3 | నెలలకు | 37-00 |
| 6 | నెలలకు | 74-00 |
| 12 | నెలలకు | 148-00 |

1-1-87కు పూర్వం చెల్లించిన చందాదారుల చందాలు కొత్తరేట్ల ప్రకారం సవరించబడును.

మార్కెటింగ్ మేనేజర్


తన ఎదుట ఒక చిన్న ద్వీపం. అందులో ఒక పరిపాలనా యంత్రాంగం. ఆ ద్వీపంలో ఒక రాజ్యాంగం. శాసనాలు రూపుదిద్దుకొంటున్నాయి. నల్ల ధనం దృశ్యాదృశ్యంగా సామాజిక జీవనాన్ని శాసిస్తోంది. ద్వీపంలోని ప్రజలను దోమల పీడ వేధించి కలవరపరుస్తోంది. వ్యాధులు ప్రబలిపోయాయి. జీవితం నరకప్రాయంగా వుంది. ప్రజల్ని ఈ పీడ నుండి విముక్తి చెయ్యాలని ఒక యువకుడు ముందుకువచ్చి దోమల జీవిత చక్రాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, పరిశోధనలు జరిపి చివరకు ఒక విచిత్రమైన వాయువును (గ్యాస్) కనుక్కొన్నాడు. దానిని సిలెండర్లలో నింపి క్రమబద్ధంగా విడుదలచేస్తే నిర్ణీత విస్తీర్ణంలో వున్న ఆడ దోమలన్నీ ఆ వాసనకు ఆకర్షించబడి సిలెండర్ చుట్టూ చేరి గుడ్లు పెట్టే శక్తిని శాశ్వతంగా కోల్పోతాయి. ఇలా ద్వీపంలో ఆరు నెలపాటు ఒక పథకం ప్రకారం ఈ వాయువు విడుదలచేస్తే దోమల నిర్మూలన జరుగుతుందని ప్రాథమిక పరీక్షలు జరిగినాక ప్రభుత్వం అంగీకరించింది. ఆ యువకుణ్ణి సన్మానించి, గౌరవించి అతని ఫార్ములాను కొనుగోలుచేసింది. ఒక చట్టరీత్యా కార్పొరేషన్‌ను సృష్టించి ఈ గ్యాస్ ఉత్పత్తి, సరఫరాలకు గుత్తాధిపత్యం కట్టబెట్టింది. ప్రజలంతా మంచిరోజులు వచ్చాయని ఆశతో ఎదురుచూశారు.

చకచకమని కార్పొరేషన్ యంత్రాంగం ద్వీపం నలుమూలల్లో కార్యాలయాలు ఏర్పరచింది. నాన్ అఫీషియల్ చైర్మనూ, మేనేజింగ్ డైరెక్టర్లూ, జనరల్ మానేజర్లూ, అసిస్టెంట్ మేనేజర్లూ, అకౌంట్స్ విభాగాలూ, ఆడిట్ బృందాలూ, సరఫరా శాఖల పర్యవేక్షణకు అధికారులూ తమతమ హోదాల్లో నిలిచారు.

సెమినార్లూ, కమిటీలూ, ఇవాల్యుయేషను కాన్ఫరెన్సులూ జరుగుతున్నాయి. సిటింగ్ ఫీజు - ట్రావెలింగ్ ఎలవెన్సులూ, ఇతర ఖర్చులూ సజావుగా సాగుతున్నాయి. మూడు ఏళ్ళలో చెప్పుకోతగ్గ ఫలితాలు కనపడ్డాయి. దోమలూ, వ్యాధులూ తగ్గుముఖం పట్టి డాక్టర్లకు ముట్టే ఫీజుల ఆదాయం కూడా బాగా తగ్గింది. దోమల బెడద సుమారు ఎనభైశాతం తగ్గినట్టు అంచనా వెయ్యబడింది. నలుమూలలా పెరిగిన కార్పొరేషన్‌లో ఒక కలవరం నెమ్మదిగా ప్రారంభమైంది. ఇలా దోమలు పూర్తిగా మాయమైన తర్వాత ఈ కార్పొరేషన్ భవిష్యత్తు ఏమిటి? కొన్ని పత్రికలు, తెల్ల ఏనుగులా పెరుగుతున్న కార్పొరేషన్ ఖర్చుల పద్దుల మీద, అధికారుల అవకతవకల మీదా విమర్శలు కురిపించాయి.

ఉన్నట్టుండి దోమల పెరుగుదల ప్రజలందర్నీ ఆశ్చర్యంలో ముంచివేసింది. కొన్ని రహస్య కేంద్రాల్లో సిలెండర్ల ప్రభావానికి దూరంగా వుంచి దోమలను రక్షించి, పెంచుతున్నారన్న వదంతి చెలరేగింది. అది వదంతి కాదు నిజమేనని తెలియవచ్చింది. దోమల్ని రహస్య స్థావరాలలో పెంచి ప్రత్యేక వాహనాలలో నింపి జనసమ్మర్దంవున్న పల్లెల్లో పట్నాలలో చీకటి రాత్రులలో విడుదలచేస్తున్నట్టు కొన్ని పత్రికలు ప్రకటించాయి. ప్రభుత్వం వెంటనే ఒక చట్టం చేసి దోమల్ని రహస్యంగా పోషించడం సరఫరా చెయ్యడం అపరాధమని ప్రకటించింది. అపరాధుల్ని పట్టుకునే అధికారుల్ని నియమించింది. మెరుపుదాడులు ప్రోత్సహించింది. ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించింది. ఒక స్థావరం పట్టుబడితే వేరొకచోట ఇంకో రహస్య స్థావరం పుట్టుకొని వస్తోంది. సిలెండర్ల డిమాండ్ పెరిగి కార్పొరేషన్ అధికంగా ఉత్పత్తి చేస్తూనేవుంది. "ఇది పచ్చిమోసం. దోమల్ని నిర్మూలించడానికి కనుగొన్న ఫార్ములా ప్రజల్ని దోచుకుందుకు ఉపయోగించబడుతోంది. ఈ అన్యాయం ఆపండి" అని శాంత గట్టిగా అరుస్తోంది. "ఏమిటమ్మా అలా అరుస్తున్నావు" అని గోపి తల్లిని తట్టి లేపేదాకా శాంతకు తెల్లవారినట్టు తెలియనేలేదు.

